పేదింటికి రేషన్ పండగ

నవంబర్ 1 నుంచి సరుకుల పంపిణీ- కార్డుదారులకు కందిపప్పు, చక్కెర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైకాపా ప్రభుత్వంలో ఐదేళ్లు పేదలకు నిత్యావసర సరుకులు అరకొరగా ఇచ్చి ఆయా వర్గాలను పండగలకు దూరం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ బియ్యం తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సరుకులు ఇవ్వకుండా కాలయాపన చేసింది. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో తెల్లరేషన్‌కార్డు దారులు ఆనందంగా పండుగ చేసుకునే వీలు కలిగింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు కనీసం వారానికి సరిపడ బేడలు, చక్కెర ఇవ్వాలని నిర్ణయించింది. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గతంలో ప్రతి రేషన్‌కార్డుకు బియ్యం, గోధుమ, చక్కెర, కందిపప్పు, రాగిపిండి, ఇతర సరుకులు పంపిణీ చేసేది. ఎర్రగుంట్ల మండల పరిధిలో నవంబర్ నుండి సరుకులు ఇవ్వనుంది. ప్రతి కార్డుకు ఒక కిలో బేడలు, అరకిలో చక్కెర పంపిణీ చేస్తుంది. కందిపప్పు కిలో రూ. 66లు, చక్కెర రూ. 16.50 -2లో

విశాలాంధ్ర

వైఎస్‌ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 31, అక్టోబరు 2024 | 8 పేజీలు

వాలంటీర్లకు..

విధులు కేటాయించాలి

- పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి
- 4న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా
- అన్నమయ్యజిల్లా సీపీఐ కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర వ్యాపితంగా ఉన్న గ్రామ/వార్డు వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లకు వర్క్ కేటాయించకుండా, వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు. బుధవారం మెలకలచెరువు మండలం సోంపాళెం లో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి.ఎల్ నర్సింహులు, సాంబశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల కావస్తున్నా నేటికీ వాలంటీర్లకు ఎలాంటి వర్క్ కేటాయించడం లేదని ఇప్పటికే వాలంటీర్లు అనేక మంది రాజీనామాలు చేశారని తక్షణమే వాలంటీర్లకు వర్క్ కేటాయించి, కూటమి ప్రభుత్వం హామీ మేరకు గౌరవ వేతనం 10వేలు చెల్లించాలి కోరారు.వాలంటీర్ల ఆందోళనకు సీపీఐ, ఏఐటీయూసీ మద్దతు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా 2,60,000 ఉంది ఉన్న -2లో

ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను...

ముమ్మరం చేయాలి

- 3న ప్రారంభ సూచికగా చేలా ఊరేగింపు ఉత్సవం
- 11నుండి 21వ తేదీ వరకు ఉరుసు మహోత్సవాలు

: జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అధితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నవంబర్ 3వ తేదీ నుండి నవంబర్ 21వ తేదీ వరకు కన్నుల పండుగగా జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను ముమ్మరం చేయాలని.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిలుగా జిల్లా ఇంఛార్జ్ కలెక్టం "తో పాటు... జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్వో గంగాధర్ గౌడ్, అమీన్ పీర్ దర్గా మేనేజర్ మహ్మద్ అలీఖాన్, ఆర్డీవో జాన్ ఇర్విన్, నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, సంబందిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ... ఊరుసు మహోత్సవాల్లో -3లో

కరువు జాబితాలో

ఒక్క మండలం కూడా లేకపోవడం దారుణం

వెంటనే ప్రకటించకపోతే ఆందోళనలు

వైఎస్ఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిన 54 కరువు మండలాల జాబితాలో కడప జిల్లాలో ఒక్క మండలం కూడా లేకపోవడం చాలా దారుణమని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో రాయలసీమ పరిధిలోని 5 జిల్లాల్లో 54 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. నైరుతి ఋతుపవనాలు సీజన్లో (జూన్ -సెప్టెంబర్) రాష్ట్ర సాధారణ వర్షపాతం 574.7 మిమీ ఉండగా 681.6మిమీ వర్షపాతం నమోదైందన్నారు. అయినప్పటికి కొన్ని -2లో

ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోదామును బుధవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. మధుసూదన్ రావు, ఆర్డిఓ ఏ.శ్రీనివాస్, తాసిల్దార్ పుల్లారెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహకుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటి: ప్రజా దర్బార్ కార్యక్ర మం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిం చడం జరుగు తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి ప్రాంతంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగు తుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి గ్రామాలలో బోర్లు వేసి మోటార్ల గురించి ప్రజలకు నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా నీరు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ మంత్రి ఆదేశాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7న ఏపిఎస్బిసిఎల్ డిపో మదనపల్లి నందు బహిరంగ వేలం

విశాలాంధ్ర-మదనపల్లె: మేనేజింగ్ డైరెక్టర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేగెస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆదేశానుసారం మదనపల్లి ఏపిఎస్బిసిఎల్ డిపో నందు నవంబర్ 7వ తేదీన ఉదయం10:00 గంటలకు బహిరంగ వేలం వేయబడునని డిపో మేనేజర్ ఓ ప్రకటన లో తెలిపారు. అందుబాటులో ఉన్న అసెట్స్ అనగా ఫ్రిడ్జ్ 65 , ఇన్వెటర్ విత్ బ్యాటరీ 67, కాష్ చెస్ట్ 75 , స్కానర్స్ 240 , కాష్ కౌంటింగ్ మిషన్స్152 ఆసక్తి కలవారు నిర్దేశించిన రూ. 5000/- ముందస్తు డిపాజిట్ తో వేలంలో పాల్గొనవచ్చునన్నారు. వేలం జరుగు ప్రదేశం ఏపీఎస్బీసీఎల్ డిపో, వలసపల్లి గ్రామం, పుంగునూరు రోడ్డు, %ఎ/శీ% జ్యూస్ ఫ్యాక్టరీ, మదనపల్లి -517325. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు స్టోర్ ఆఫీసర్ -9701777938, అసిస్టెంట్ మేనేజర్ - 8639494220, డిప్యూటీ మేనేజర్ - 9866144462 సంప్రదించవలెనని, పూర్తి వివరములకు డిపో మేనేజర్, ఏపిఎస్బిసిఎల్ డిపో,మదనపల్లి వారి కార్యాలయం నందు పని దినములలో ఆఫీసు వేళల్లో సంప్రదించవచ్చున్నారు.

దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మదనపల్లె: దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకు లు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆకాంక్షించారు. ఈ దీపావళి ప్రతి కుటుం బంలో వెలుగులు, సంతోషాలు నింపాలని కోరుకున్నారు. బాణా సం చా కాల్చేటప్పుడు ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి స్వగ్రామాలకు ప్రయాణం చేసి వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్వరగా ఇంటి చేరాలనే ఆత్రుతతో వేగంగా వెళ్ళడం చేయవద్దని కోరారు. ప్రయాణ సమ యంలో చిన్నారులు, మహిళలు, వృద్ధులతో కలిసి వెళ్ళే సమయంలో బస్సులు, రైలు తదితర వాహనాలలో ప్రయాణించి క్షేమంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. దీపావళి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా సోదరులు, కార్మిక సోదరులు నియోజకవర్గ ప్రజలకు ప్రతిఒక్కరికి పేరు పేరునా శు భాకాంక్షలు తెలియజేశారు.

అర్హత గలిగిన ఆలయాలకే ధూప దీపం

విశాలాంధ్ర-గాలివీడు: ఎలాంటి ఆదాయ వనరులు లేని ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అర్హత గలిగిన ఆలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్య పథకం వర్తిస్తుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శివయ్య పేర్కొ న్నారు. బుధవారం పూలికుంట పంచాయితీలోని శ్రీ రామస్వామి దేవాలయం, చెన్నారాయుడు స్వామి దేవాలయం, బోరెడ్డి గారి పల్లి పంచాయితీలోని శ్రీ రామాలయం,బోయకొండ గంగమ్మ దేవాల యం,లక్కిరెడ్డి పల్లి మండలం కుర్నూతల శివాలయాలను సందర్శించారు. ఈసందర్భంగా పూలికుంటలో ఆయన మాట్లాడుతూ ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తు చేసిన దేవాలయాలను పరిశీలించామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పార్థసారథి రెడ్డి, లక్ష్మినారాయణ,టిడిపి నాయకులు నాగేశ్వర రావు,ప్రభాకర్ నాయుడు, అర్చకులు సుబ్రమణ్యం శర్మ ,మురార్జీ,హరినాథ్ రెడ్డి,సాంబశివ,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు నివాళులు అర్పించిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం : శివారెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణా శాఖ యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలనగారి పల్లెకు చెందిన ఊటుకూరు శివారెడ్డి అనారోగ్యం తో మంగళవారం రాత్రి మృతి చెందాడు విషయం తెలుసుకొని బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి పాలనగారిపల్లి కు విచ్చేసి శివా రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదాచారు ఆయన వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్నిధిలో మాజీ ఉపరాష్ట్రపతి సతీమణి ఉషా

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాన్ని మాజీ ఉపరాష్ట్ర పతి సతీమణి ఉషా దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూర్ణ కుంభం స్వాగతం పలికి దేవస్థానం ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి,బ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఆమెకు పూలమాలలతో శాలువలతో సత్క రించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర గురించి పూజారులు వివరించారు. అనం తరం శ్రీ ఈశ్వరీ దేవి ఆలయం దర్శించుకోవ దం ఆలయం మఠాధి పతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఆమెకు చీర సారే అందించారు. శ్రీ వీం్బ్రహ్మేంద్ర స్వాముల వారు నివాసం గృహ, పోలేరమ్మ ఆలయాన్ని కక్కయ్య స్వాముల దర్శించుకున్న అనం తరం శ్రీ అచలానంద ఆశ్ర మం, ఆలయ మఠాధిపతులు శ్రీ వీరజా నందస్వామి,తో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర గురించి తెలియ జేసారు. బ్రహ్మ సాగర్ రిజర్వా యర్ తిలకించారు. అతిథి గృహం లో విశ్రాంతి తీసుకోని, అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రథమ శిష్యుడైన సిద్ధయ్య స్వామి ఆలయ దర్శించు కున్నారు. వీరి వెంట, ప్రభాకర్ నాయు డు, మఠం తాహశీల్దార్ దామోదర్ రెడ్డి, డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరంగయ్య, మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్, బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్ర శేఖర్, ఏఎస్ఐ గుర్రప్ప, సూర్యానారాయణ, బిజెపి నాయకు లు రెడ్డి, టీవీప్రతాప్ రెడ్డి, లక్ష్మీదేవి, సుబ్బ రాయుడు, పెద్దిరెడ్డి చంద్ర ఓబుల రెడ్డి, మఠం, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, వీఆర్వోలు చంద్రశేఖర్, సుధాకర్, ఈశ్వరయ్య బుశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు పటేల్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత స్వాతంత్ర్య సమరంలోను అనంతరం దేశ ఐక్యతకు పాటుపడిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ని, నేటి యువత ఆయయను స్ఫూర్తిగా తీసుకోవాలని వివేకా నంద కాలేజీ కరెస్పాండంట్ డి.ఎస్.ఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర మరియు జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన మాదకద్రవ్యాల చిత్రలేఖన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నుంచి ప్రేరణ పొందాలని యువతకు పిలుపు నిచ్చారు. వివేకానంద కళాశాల డైరెక్టర్ డాక్టరు ఎన్.పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కుమనిషి చేసిన సహస కార్యక్రమలు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ దేశం ఐక్యతను అయన చేసిన ఎన్నో మరుపురాని సంఘటనలను గురించి ఉత్తేజపరు స్తూ పటేల్ సంకల్ప బలం గొప్పదని భారత దేశ చరిత్ర లో విలువైన మనిషి అని ఆయనను కొనియాడారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం రోజు దేశానికి పెనుమ పైన మాదక ద్రవ్యాల పైన చిత్రలేఖన పోటీలు పెట్టి విజేతలకు యాజమాన్యం చేతుల మీదుగా బహుమ తులు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని మరియు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల నాగమణి, ఎన్.ఎస్.ఎస్ పిఓ. మస్తాన్ బి, సంస్థ సభ్యులు విజయ్, శ్రీకాంత్, సుష్మిత, హర్షిత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

..ఒక్క మండలం కూడా లేకపోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి) మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం మరియు డ్రై స్పెల్ నమోదైందన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ కరువు మాన్యువల్ ప్రకారం రెండు మ్యాన్డేటరీ సూచికలు (వర్షపాతం మరియు డ్రై స్పెల్) మరియు నాలుగు ఇంపాక్ట్ సూచికలు (వ్యవసాయ క్రాప్ ఏరియా, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిస్చర్, హైడ్రాలజీ), క్షేత్రస్థాయిలో వాస్తవాలతో కూడిన జిల్లా కలెక్టర్ నివేదిక (పంట నష్టం 33% మరియు అంతకంటే ఎక్కువ) నియమాల ప్రకారం ఖరీఫ్-2024లో 27 మండలాల్లో తీవ్ర కరువు, 27 మండలాల్లో మధ్యస్థ కరువు ప్రకటించినట్లు తెలిపారు. కర్నూలు -2, అనంతపురం-7,శ్రీసత్య సాయి-10, అన్నమయ్య-19, చిత్తూరు-16 మండలాల్లో కరువు నిలబడినట్లు ప్రకటించిన విపత్తుల నిర్వహణ సంస్థ కడప జిల్లాలో కరువు కనపడలేదా అని ప్రశ్నించారు. కడప జిల్లాలోని 36 మండలాలలో 2024 ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 77,169 ఎకరాలకు గాను 66998 ఎకరాలు సాగు అయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి అన్నారు. సాగు చేసిన పంటలన్నీ తీవ్ర వర్షాభావంతో ఎండిపోయాయన్నారు. అతను దాటి కురిసిన వర్షాల వల్ల రైతులకు పెద్ద ప్రయోజనం కలగలేదన్నారు. జిల్లాలోని పెద్ద ముడియం, కలసపాడు, తొండూరు మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదయింది అన్నారు.

అయినా కూడా ఈ మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం విచారకరం అన్నారు. ప్రాథమిక సమాచారం అంచనా ప్రకారం 20 మండలాల్లో కరువు విలయతాండవం చేసిందన్నారు. జిల్లాలో రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం ఇఫ్కో లంబ కంపెనీలకు కూడా చెల్లించాలన్నారు. అన్ని విధాలా నష్టపోయిన రైతాంగాన్ని పంటల బీమా, పెట్టుబడి రాయితీ పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంపెనీలు ఉద్దేశపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వ కరువు మాన్యువల్ ప్యారా మీటర్స్ నమోదులో చేతివాటం ప్రదర్శించి రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు.

వెలుగును నింపే పండుగ దీపావళి

విశాలాంధ్ర-అట్లూరు : చీకటిని పారద్రోలు తో వెలుగులు తెచ్చే పండుగ దీపావళిఅని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ అన్నారు. భారతీ య సంస్కృతికి ప్రతిబింబంగా విజయానికి ప్రతీకగా ప్రజలందరూ సమైక్యంగా ఈనెల 31న గురువారం జరుపుకొనే దీపావళి పండుగ నియోజకవర్గంలోని ఏడు మండలా ల్లోని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ సూర్యనారాయణ రెడ్డి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కాకర వత్తులు, చిచ్చుబుడ్ల వెలుగులతో నియోజకవర్గంలోని ప్రతి ఇంట శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. భారత పురాణాల ప్రకారం లోక కంటకుడైన నరకాసురుడనే రాక్షసుని సంహరించిన ఆనందంతో దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రత్యేకగా చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా దివ్య వెలుగుల దీపాలను వెలిగేస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ ఈ దీపావళి పండుగ జరుపుకుంటున్నారన్నారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

..విధులు కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి) వాలంటీర్లు కు కూటమి ప్రభుత్వం ఎవరిని తొలగించ భోమని మాట ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.వాలంటీర్లు ఎవరూ రాజీనామాలు చేయొద్దని వాలంటీర్లకు డేట్ ఆఫ్ జాయినింగ్, డేట్ ఆఫ్ రిటైర్మెంట్ ఉన్నాయని, వాలంటీర్లను ప్రభుత్వానికి తొలగించడానికి హక్కు లేదని తెలిపారు.గతంలో బలవంతంగా రాజీనామా చేయించిన వాలంటీర్లను యదావిధిగా కొన సాగించాలి డిమాండ్ చేశారు. వాలంటీర్ల సమస్యలపై నవంబర్ 4వ తేదీన మదనపల్లి సబ్ - కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని మెలికల చెరువు మండలంలో ఉన్న వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి, సీపీఐ నాయకులు నిజాముద్దీన్ పాల్గొన్నారు.

... రేషన్ పండుగ

(మొదటి పేజీ తరువాయి) చెల్లిస్తే లబ్ధిదారులకు ఇవ్వనున్నారు. వచ్చే నెల 1నుంచి బియ్యంతో పాటు కందిపప్పు, చక్కెర పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఎర్రగుంట్ల మండల పరిధిలో 37 రేషన్ దుకాణాలు ఉండగా 20,441 కుటుంబాలకు లబ్ది చేకూరనుండగా ఇందులో ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని 13 చౌకదుకాణాల ద్వారా 8,239 మంది కార్డుదారులకు ప్రయోజనం చేకూరనుంది. మండల తాహసీల్దార్ శోభన్‌బాబు మాట్లాడుతూ 1వ తేదీ నుండి కార్డుదారులకు చక్కెర అరకిలో, బేడలు కిలో చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.

మిట్స్‌లో దీవాలి ధార కార్యక్రమం

విశాలాంధ్ర–మదనపల్లె:- మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, మదనపల్లె కళాశాల నందు ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ వారు దీవాలి పండుగ సందర్భంగా దీవాలి ధార కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు దాండియా నృత్యాలను సాంప్రదాయ దుస్తుల్లో ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ మాట్లాడుతూ మన భారతదేశం నృత్యకళలకి పెట్టిందిపేరని, వాటిలో ఈ దాండియా నృత్యం కూడా ఒకటని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థికి మానసికంగా మరియు శారీరకంగా తోడ్పడతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు వారిలోని ప్రతిభను గుర్తించి ఆయా రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి కమల్ బాషా, స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి రెడ్డి హేమంత, శాయిజ్ అహమ్మద్,నవీన్, ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్‌కు ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర – రామాపురం : ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ అధినేత సి వి సుబ్బారెడ్డి తెలిపారు మండలంలోని శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్ కు దీపం పథకం ఉజ్వల పథకం గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారు రేషన్ కార్డు ఉండి డిపాజిట్ కనెక్షన్ ఉన్నవారికి ఉచిత గ్యాస్ పథకం వర్తిస్తుందని వీరందరూ ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కింద ఇప్పటికీ 14006 మంది ఈకేవైసీ చేయించుకున్నారని80 శాతం చేయించుకున్నారని మిగిలిన 20 శాతం వారు కూడా త్వరగతినఈకేవైసీ చేయించు కోవాలన్నారు తమ ఏజెన్సీకింద రామాపురం వీరబల్లి మండలాల వినియోగ దారులు ఉన్నారని చాలావరకు వ్యవసాయ కుటుంబాల వినియోగ దారులు ఉన్నారని దీపావళి పండుగ రోజు నుండి మార్చి31 వరకు ఒక సిలిండర్ వస్తుందని వినియోగదారులు తమ సెల్ ఫోన్ లోనే బుక్ చేసుకోవాలని డీఎసివస్తుందని డెలివరీ మీ ఏరియా కు వచ్చే ఆటో డ్రైవర్ కు డీఎసినెంబర్ ఇచ్చి సహకరించాలని కోరారు.

ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

విశాలాంధ్ర – కడప : జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ఆదేశాల మేరకు, బద్వేల్ రేంజ్ ఫారెస్ట్ అధికారులు బద్వేల్ రేంజ్, బ్రాహ్మణ పల్లి బీట్ నందు, ఎర్ర చందనం దుంగలను స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశా రు. మరియు 4 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేస్కున్నారు. అంతే కాకుండా, బద్వేల్ రేంజ్ బోయన పల్లి బీటు పరిధిలో ప్రాణాలతో ఉన్న అత్యంత అరుదైన అలుగుని విక్రయించడానికి ప్రయత్నిస్తూ మరో ఐదుగురు వ్యక్తులు బద్వేల్ ఫారెస్ట్ అధికారులకు పట్టుబడ్డారు. ఈ కేసులో ఒక ఆటో మరియు రెండు ద్విచక్ర వాహనాలను అధికారులు స్వాధీనం చేస్కున్నారు. ఇందు మూలంగా, జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్, ఎర్ర చందనం స్మగ్లింగ్ చేయడం చట్ట రీత్యా నేరమని మరియు పంగోలిన్ (అలుగు) అనే వన్య ప్రాణి ఎటువంటి హాని చేయని మరియు అంతరించి పోయే ప్రాణుల జాబితాలో ఉందని, ఈ ప్రాణిని విక్రయించడం లేదా హాని కలిగించడం తీవ్రమైన నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, బి. స్వామి వివేకానంద, సబ్ డి ఎఫ్ ఓ , బద్వేల్, కె. వెంకట శేషయ్య, ఇం చార్జి ఎఫ్ ఆర్ ఓ .ఎన్.ఎస్. ఖాజావల్లి, ఎఫ్ ఎస్ ఓ, బ్రాహ్మణపల్లి, ఎం. పుష్పరాజ్, ఎఫ్బిఓ , సి. విజయలక్ష్మి, ఎఫ్బిఓ, ఎం. సువర్ణ కుమార్ ఎఫ్బిఓ, పి. రాజేష్ రెడ్డి, ఎఫ్బిఓ, ఎల్. లక్ష్మీ నరసమ్మ, ఎఫ్బిఓ, ఎస్. డి. మున్నాఫ్, ఏబిఓ, ఎస్. అక్బర్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేషనల్ హైవే రోడ్డు భూసేకరణ అక్రమణలపై నిగ్గు తేల్చాలి :సీపీఐ

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : బెంగుళూరు వయా అనంత పురం శింగరాయకొండ అమరావతి కి వెళ్లి 167 బి జాతీయ రహదారి భూసేక రణ లో కోల్పోయిన భూముల నష్ట పరిహా రంలో జరిగిన అక్రమాలపై జిల్లా ఉన్నతాధి కారులు నిగ్గు తేల్చా లని,భూములు కోల్పోయిన రైతుల అకౌంట్లో జమ చేయాలని సిపిఐ బద్వేలు ఏరియా సహాయ కార్యద ర్శి పిడుగు మస్తాన్ ,సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్‌లు డిమాండ్ చేశారు. బుధవారం పోరుమామి ళ్ళ మండల తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి జాతీయ రహదారి భూసేకరణలో జరిగిన అక్రమాలపై సీపీఐ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 167 బి జాతీయ రహదారి నిర్మాణము నకు కావాల్సి న భూము ల భూసేకరణ లో భూము లు కోల్పో యిన రైతులకు నష్ట పరిహారం రైతు లకు ఇవ్వడంలో, రెవెన్యూ రికార్డుల నుతారుమారుచేసి ఎలాంటిభూము లు పోకున్నా వారికి నష్టపరిహారం రాసి రికార్డుల ను తారుమారు చేసి న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, ఏఐటియుసి నాయకులు పీరయ్య,లు డిమాండ్ చేశారు.పోరుమామిళ్ల మండల రెవెన్యూ అధికారులు దళా రి తిమ్మారెడ్డి నరసింహా రెడ్డి నీ అడ్డు పెట్టుకొని రికార్డులను తారుమారు చేసి వచ్చిన సొమ్ములో వాటాల ను పంచుకున్న డిప్యూటీ తహశీల్దార్ సంజీవరెడ్డి, మండలసర్వేయర్ జానీ పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. అలాగే జాతీయ రహదారి 167 బి లో భూమి కోల్పోయిన సనమాల చెన్నయ్యకు, బొప్పా పురం గ్రామా నికి చెందిన పేద దళిత కుటుంబా లకు చెందిన వారి ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వక పోగా,రెవెన్యూ అధికారులు తప్పు డు రికార్డులను సృష్టించి కేవలం అగ్రకులాల కు చెందిన "రెడ్డి" పేరు కలిగి భూములు రోడ్డుకు పోకుండా దూరంగా ఉన్నవాటికి 20 లక్షలకు పైగా నష్టపరిహారం చెల్లించేలా చేశారన్నా రు. ఇందులో నెలకొన్న అంతుబట్టని ఆంతర్యమేమి టో రెవెన్యూ అధికారులకు తెలియాల న్నారు. చివర కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలంలో కొంతమంది భూమి ఆక్రమిం చినట్లు ఆన్ లైన్లో పొందు పరిచి వారికి నష్టపరిహారం ఇప్పిం చడం లో రెవెన్యూ అధికారులవాటా ఎంత ? ఈ సమస్యపై ఉన్నతాధి కారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఈ ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల సర్వేయర్ జానీ అక్రమ ఆస్తుల పైన,సంజీవరెడ్డి ఆస్తులు పై సిబిఐ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులను వారు కోరారు.

రూ.10లక్షల ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర–పులివెందుల: వైఎస్సార్ జిల్లా బద్వేల్ ప్రాంతంలో ఇటీవల చోటు చేసుకున్న బాలిక హత్య కేసు సంఘటనలో బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఆ మేరకు మొత్తాన్ని వైసీపీ నాయకులు స్థానిక మాజీ సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం అందిం చారు. బద్వేల్ ప్రాంతంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఓ ప్రేమోన్మాది చేతిలో బలైన సంగతి తెలిసిందే. ఈ విషయమై మాజీ సీఎం జగన్ బద్వేల్ ప్రాంతానికి వెళ్లి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా బాధితురాలి కుటుంబ సభ్యులకు తాను తన వంతు సాయంగా రూ.10లక్షలు ఆర్థికసాయం అందజేస్తా నని జగన్ హామీనిచ్చారు. ఇచ్చిన హామీ మేరకు జగన్ అందజేసిన రూ.10వేల చెక్కును బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

...ఏర్పాట్లను ముమ్మరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) భాగంగా.. నవంబర్ 3వ తేదీ నిర్వహించే "చేలా" కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుంది. ఊరుసు ప్రారంభ సూచికగా ఈ కార్యక్రమాన్ని దర్గా నుండి నగరంలోని పలు ప్రధాన మార్గాల ద్వారా దాదాపు 500 మందితో ఊరేగింపుగా నిర్వహించి చివరగా పీఠాధిపతులు వారి గృహం వరకు వెళ్లి.. చేలా సమర్పణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు దర్గా కమిటీ సభ్యులు అందరూ ఎలాంటి కొరత లేకుండా సమన్వయ సహకారం అందివ్వాలన్నారు. ఈ ఉరుసు మహోత్సవానికి లక్షలాది మంది భక్తులు వస్తారని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలన్నారు. పారిశుద్యం, రోడ్లు, విద్యుత్, మంచి నీరు వసతులకు ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం శాఖల వారీగా చేస్తున్న ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్ సమీక్షించారు. గతంలో కంటే ఈ ఏడాది ఉరుసు ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రజ లందరూ కుటుంబ సమేతంగా హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడు తూ.. పోలీస్ శాఖ అన్ని కోణాలలో భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగింద న్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండా ఉరుసు మహోత్సవాన్ని జరిపించ డంలో పోలీసు శాఖ అన్ని రకాల భద్రత చర్యలను చేపట్టిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా.. రూట్ మ్యాపింగ్ చేసి సిబ్బందికి డ్యూటీలు కేటాయించడమైందన్నారు. దర్గా కమిటీ సహకారం తో.. దర్గాను వెళ్లే మార్గాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో... డిప్యూటీ డిఎం హెచ్ ఓ డా. ఉమామహేశ్వర కుమార్, ఫైర్ అధికారి ధర్మారావు, ఆర్టీసీ ఆర్ ఎం గోపాల్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రాకేష్, తదితర శాఖల అధికారులు, దర్గా మత పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంచితే ఉద్యమం తప్పదు: సిపిఐ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజలపై భారం మోపితే గత హైదరాబాద్ బషీర్ బాగ్ తరహ ఉద్యమం తప్పదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య కూటమి ప్రభుత్వా న్ని హెచ్చరించారు.బుధవారం పాత్రికేయు లతో మాట్లాడారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 5 సంవత్సరాల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచమని నాణ్యమైన విద్యుత్ అందిస్తా మన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు.ఇప్పటికే ప్రజలు విద్యుత్ బకాయిల మోతతో సతమతమ వుతున్న నేపథ్యంలో మధ్య తరగతి ప్రజలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధిక భారం మోపడానికి సిద్ధమైతే తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీలు పెంచితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.వెనుకాడే ప్రసక్తి లేదన్నారు.

ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర–వేంపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి యోగా ఆంజనేయులు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత దేశం యొక్క స్థిరత్వాన్ని కాపాడుటలో , దేశం అభివృద్ధి చెందుటలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుం దని తెలియజేశారు .వైస్ ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర మాట్లాడుతూ మతసామ రస్యాన్ని పెంపొందించుటలో, ప్రాంతీయత, భాషావా దం మొదలైన వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయుటకు ఉపయోగపడు తుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జాతి సమైక్యత కోసం తన శక్తి సామర్థ్యాలను ధార పోసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహనీయుల అడుగుజాడల్లో మనము కూడా నడచి దేశ ప్రగతికి బాటలు వేయాలని తెలి యజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్ డాక్టర్ ఎం శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ సి మల్లేశ్వర మ్మ, డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , వాలంటీర్లు , పాల్గొన్నారు. విభిన్న పోటీలలో గెలు పొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు.

యువత సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర– పులివెందుల: సమాజాభివృద్ధి లో యువత భాగస్వాములు కావాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం డెంట్ మల్లీశ్వరి పిలుపు నిచ్చారు. స్నేహితఅమతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో దివాలి విత్మై భారత్ కార్యక్రమంలోభాగంగా స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవలందించారు.ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ వ్యాధులతో పోరాడుతున్న రోగులకు సహాయం అందించడం మన అదృష్టమన్నారు. కార్యక్ర మంలో ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు, అసిస్టెంటు ప్రొఫెసర్ నవీన్, ఆయా కళాశాలల జాతీయ సేవా పథకం అధికా రులు జయమ్మ, నివేదిత, ఎనిత, రాజశేఖర్, శ్రీనివాస్, బాల నారాయణ, సేవా సమితి అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కలిసిన మఠం నేతలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత, మా జీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మైదుకూరు మాజీ శాసనసభ్యులు, శెట్టిపల్లి రఘురామిరెడ్డి కలిసి బ్రహ్మంగారిమఠం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మైదుకూరు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, భర్త మన్యం శంకర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు, భర్త మాజీ సహకార పరపతి సంఘం డైరెక్టర్, కోనపులి రాజా నాయుడు, మరో కొంతమంది నాయకులు పార్టీ అధినేతను ఇడుపులపాయలో ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి పూలమాలలో శాలువలతో సత్కరించి అనంతరం ఆయన నియోజకవర్గ సమస్యలు మండల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి మోటారుకు మరమ్మత్తులు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ నల్లగుట్టపల్లి సమీపంలోని యానాది కాలనీలో బుధవారం తాగునీటి పంపు తాగునీటి మోటారు మరమ్మత్తులు చేయించినట్లు టిడిపి సీనియర్ నాయకులు ఎల్వి రమణ,ఎస్సీ సెల్ నాయకులు చంద్రమౌళిలు తెలిపారు. రెండు నెలల క్రితం మోటారు కాలిపోవడంతో పక్కన పెట్టేశారు. వారం రోజుల క్రితం యానాది కాలనీ నివాసులకు తాగునీటి వసతి కల్పించాలని గిరిజన సంఘం నాయకుడు అమ్ము నాయక్ సంబంధిత అధికారులకు వినతిపత్రం అంద జేశారు. ఈ మేరకు టిడిపి నాయకులు మోటార్ ను రిపేరు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు.

ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర:-కడప : ప్రమాదరహిత దీపావలి పండగ నిర్వహణకు ప్రజలందరూ సహకరిం చాలని టపాసుల దుకాణాల తనిఖీ అనంతరం జిల్లా సహాయ అగ్ని మాపక అధికారి బసిరెడ్డి పేర్కొన్నా రు. అనంతరం బసిరెడ్డి మాట్లాడుతూ దుకాణాల షెడ్లను రేకులతో ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదాల పట్ల చైతన్య వంతులను చేస్తూ పలు సూచనలు చేశామన్నారు. తమ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షిస్తా రన్నారు. మున్సిపల్ మైదానంతో పాటు బిల్లప్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుకాణాలను పరిశీలించారు.

మున్సిపాలిటీ సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మునిసిపల్ సాధారణ సమావేశాన్ని బుధవారం మున్సి పల్ చైర్మన్ వాకమళ్ళ రాజ గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగినది ప్రజలకు అందుబాటులో ఉంటుఉత్తమ సేవలను అందిం చడమే లక్ష్యం అనీ ప్రజలకు అన్నివేళలా అందు బాటులో ఉంటూ వారికి ఉత్తమ సేవలు అందించడమే తమ జీవిత ప్రధాన లక్ష్యం అని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సభాభవనంలో బుధవారం కౌన్సిలర్ల సాధారణ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీహయాంలో ఆశించినంత అభివృద్ధి చెందిన విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు. అదేవిధంగా పట్టణంలో రహదారుల వ్యవస్థ ను పూర్తిగా మెరుగుపరిచామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు ఏర్పాటయిందన్నారు. అదే విధంగా ఆధ్యాత్మికంగా కూడా అభివృద్ధి చెందిందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ హయాంలో అనేక ఆలయాలకు అభివృద్ధి జరిగిందన్నారు ఆల యాలలోకి వెళ్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు.రోడ్ల అభివృద్ధికి బద్వేల్ పట్టణానికి ప్రత్యేక ప్యాకేజ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి గారు ప్రకటించిన విషయం ప్రజలందరికీ తెలిసిన అన్నారు. అదేవిధంగా మైదుకూ రు రోడ్డులో ఉన్న మున్సిపల్ పెట్రోల్ బంకు నిర్మాణానికి మునిసిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ ప్రత్యేక శ్రద్ధ వహించి అకుంఠిత దీక్షతో పెట్రోల్ బంకు పనులు పూర్తయ్యేందుకు. సహకరించా రన్నారు.పెట్రోల్ బంకు ప్రారంభాన్ని కూడా ఆయన సంపూర్ణ సహకారం ఉంది అనంతరం వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణగారిని మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి గారు మునిసిపల్ కమీషనర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు సభాభవనంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు ఆయాశాఖ అధికారులు పాల్గొనడం జరిగినది.

పొలం విషయంపై ఘర్షణ

ఇరు వర్గాల వారికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండల పరిధిలోని పెద్దదండ్లూరు గ్రామంలో పొలం తగాదా విషయంపై వైసీపీ నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు ఇరువర్గాల వారు తీవ్రంగా ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో దాదాపు 9 మందికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల వివరాలు మేరకు పెద్దదండ్లూరు గ్రామంలోని ఇరు వర్గాలకు చెందినవారు పొలం క్షేమంలో తీవ్రంగా ఘర్షణ పడ్డారని ఈ ఘర్షణ లో కూటమి మద్దతుదారులైన నడిపి ఎల్లారెడ్డి, గురివిరెడ్డి రామాంజనీయ రెడ్డి, పెద్ద తిమ్మన్నలకు రక్తగా యాలు అయ్యాయి. వైసిపి వర్గానికి చెందిన హను మంతరెడ్డి, గురివిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఎల్లా రెడ్డి, సుధాకర్ రెడ్డిలకు గాయాలు కాగా వీరిలో హనుమంత్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ మేరకు ఇరు వర్గాల బాధితులను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక చికిత్స కోసం తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలోని బాధితులను పరామర్శించారు. తీవ్రంగా గాయ పడిన వారిని మెరుగైన వైద్యం కోసం కడపకు వైద్యులు పంపించారు. ఈ మేరకు ఘర్షణకు పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మోటార్ల వైర్ల దొంగలు అరెస్టు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండలంలో రైతులకు సంబంధించిన మోటార్ల వైర్ల చోరీలో నలుగురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 478 మీ మోటార్ల వైరు రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ మోహన్ తెలిపారు. వివరాల ప్రకారం ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ పొలాల యందు గల మోటార్ల వద్ద గత కొన్ని రోజుల క్రితం జరిగిన మోటార్ వైర్ల దొంగతనాలకు సంబంధించిన ముద్దాయిల గురించి బుధవారం ఉదయం అందిన సమాచారం మేరకు మైదుకూరు డి.ఎస్.పి పర్యవేక్షణలో ఖాజీపేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ తన సిబ్బంది తో మండల పరిధిలోని బుడ్డాయపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మైదుకూరు నుండి ఖాజీపేట వస్తున్న అన్నలూరు గ్రామస్తులు పిల్లరామిగండ్ల సుబ్బరాయుడు(30) కొండాల రామాంజనే యులు (28) పిల్లరామిగాండ్ల వెంకట సుబ్బయ్యలు(25) ఖాజీపేట మండలం, తుడుమలదిన్నె గ్రామపొలాల్లో 13 మోటార్ల వద్ద అచ్చెనపల్లి గ్రామపొలాల్లో 12 మోటార్ల వద్ద రాత్రి వేళల్లో దొంగిలించిన సుమారు 478 మీటర్ల మోటార్ల వైరు అమ్మడానికి గతంలో దొంగి లించిన సొత్తు అమ్మిన ఖాజీ పేటకు చెందిన సయ్యద్ మౌలాలి వద్దకు అమ్మడానికి వస్తూ పోలీస్ వారిని గమనిం చి పారిపోవుటకు ప్రయత్నం చేయడంతో వారిని వెంబడిం చి పట్టుకొని, విచారిం గా వారు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. ముద్దాలు తెలిపిన వివరాల ప్రకారం ఖాజీపేట టౌన్, బిసి కాలనికి చెందిన సయ్యద్ మౌలాలి వద్ద సుమారు 280 మీ మోటార్ల వైరు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాదీనం చేసుకోవడం అయినది. ముద్దాయిలు చెడు అలవాట్లకు బానిసలై తమ త్రాగుడు అలవాట్లు తీర్చుకోవడానికి సులభ పద్ధతిలో డబ్బు సంపాదించాలని రాత్రి వేళల్లో పొలాలయందు మోటార్ వైర్లను మెయిన్ లైను నుండి తప్పించి, స్టార్టర్ మరియు మోటార్ కు మధ్య గల వైర్లను కట్ చేసి, తీసుకెళ్లి సయ్యద్ మౌలాలికి అమ్ముతున్నట్లు తెలిపారు. ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన ఖాజీపేట ఇనస్పెక్టర్ మోహన్ సిబ్బంది శ్రీనివాసులు, చిన్న సుబ్బయ్య, గంగాధర్, రత్నం ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించినట్లు తెలిపారు.

అధిక రేట్లకు అమ్ముతున్న టపాసుల వ్యాపారులు

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా టపాసుల యజమానులు టపాసుల ధరలను ప్రకటిం చకుండా దోచుకో దాచుకో అన్న తరహాలో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నారు ఏ వస్తువు ఎంత ఖరీదు అవుతుందని ప్రకటించకుండా నాసిరకపు టపాసులు అమ్ముతూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతు న్నారు. ప్రభుత్వ అనుమతులు తూతు మంత్రంగా పాటిస్తున్నారని, అలాగే సంబం ధిత అధికారులు తనిఖీలు నామ మాత్రంగా చేస్తున్నారని పలువురు విమర్శి స్తున్నారు.. ఇప్పటికైనా ఫైర్, పోలీస్, రెవెన్యూ అధికారులు టపాసుల దుకాణా లను సందర్శించి, నాసిరకపు టపాసులు అమ్ముతున్న దుకాణాలపై, అలాగే ప్రజల జేబులకు చిల్లులు వేస్తూ అధిక రేట్లు వసూలు చేస్తున్న దుకాణాదారుల యజమా నులపై చర్యలు తీసుకోవాలని పలువురుకోరుచున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ రామాంజనేయ నగర్ లో ఇటీవల ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన దస్తగిరమ్మ కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెక్కును బుధ వారం ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, గురు మోహన్, మాజీ స్టేట్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, ఆర్వీ, సాయికృష్ణ, బంగారు శీనయ్య, పుత్త శ్రీరాములు యద్దారెడ్డి, కరెంటు రమణారెడ్డి, సరితాల మౌలాలితో పాటు పలువురు చేతుల మీదుగా చెక్కును అందజేసి వారి కుటుంబాన్ని పరామర్శిం చారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల లోపే సుమారు రాష్ట్రవ్యాప్తంగా 74 మంది మహిళలపై దాడులు, అత్యాచారాలు జరిగిన ఇప్పటివరకు ఎవరిపైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు, దస్తగిరమ్మ ను హత్య చేసిన వారిపై కఠిన శిక్ష పడేలా వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో షఫీ, కౌన్సిలర్ హసన్, ఓబుల్ రెడ్డి పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కరువు మండలాలు ప్రకటించిన ప్రభుత్వం

- అన్నదాతలకు మేలు జరిగేనా?

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రాయలసీమ ప్రాంతానికి చెందిన కర్నూలు, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని 54 మండలాలు కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది ఈ ప్రకటన అన్నదాతకు మేలు జరిగే నా చర్చించుకుంటున్నారు కరువు మండలాలలో పంట నష్ట పరిహారం వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం 27 తీవ్ర కరువు, మరో 27 మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో 19 తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించారు. రాయచోటి నియోజకవర్గం నుంచి మొత్తం మండలాలు తీవ్ర కరువు మండలాలుగా రాయచోటి ,గాలివీడు, చిన్నమండెం ,.రామాపురం,సంబేపల్లి, లక్కిరెడ్డిపల్లి, రాజంపేట నియోజకవర్గం నుంచి తీవ్ర కరువు మండలాలు వీరబల్లి, సుండుపల్లి, పీలేరు నియోజకవర్గం నుంచి తీవ్ర కరువు మండలాలు పీలేరు, కలకడ, కలికిరి,వాల్మీకిపురం,గుర్రం కొండ, మదనపల్లి నియోజకవర్గం నుంచి తీవ్ర కరువు మండలాలు మదనపల్లి, నిమ్మనపల్లె, తంబళ్లపల్లి నియోజకవర్గం నుంచి తీవ్ర కరువు మండలాలు తంబళ్లపల్లి, పెద్ద తిప్ప సముద్రం, బి కొత్తకోట, కురబలకోట పై కనబరిచిన మండలాలకు ఇన్సూరెన్స్ రూపంలో, వడ్డీ రాయితీ రూపంలో రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది.

సౌత్ కొరియాలో పరిశోధనకు వైవియు ఆచార్యులు ఎం.వి శంకర్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంమెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ డా.ఎం.వి.శంకర్ సౌత్ కొరియా పరిశోధన నిమిత్తం బయలుదేరి వెళ్లారు. దక్షిణ కొరియా అంతర్జాతీయ స్థాయిలో 81 మంది పరిశోధకులను బ్రెయిన్ పూల్ ఫెలో లుగా ఎంపిక చేయగా అందులో ఆచార్య ఎం.వి శంకర్ ఒకరు. సూక్ష్మ పదార్థాలను ఉపయో గించి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పై పరిశోధనలు చేస్తారు. డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్లో బ్రెయిన్ పూల్ ఫెలోగా పని చేస్తారు. ఏడాది పాటు చేసే పరిశోధనల వల్ల రాబోయే రోజు ల్లో వైవియూకు మెరుగైన ఎన్.ఐ.ఆర్.ఎఫ్, న్యాక్ అక్రిడి టేషన్ వంటి సారూప్య ర్యాంకులు పొందేందుకు అవకాశం కలుగుతుంది.అత్యాధునిక సౌకర్యాలతో పరిశోధన లు చేస్తున్న దక్షిణ కొరియాలోని అంతర్జాతీయ పరిశోధకులతో పరస్పర చర్యతో తన శాస్త్రీయ నైపుణ్యాలను మెరుగు పరుచుకునేందుకు అవకాశం కలుగుతుం దని ఆచార్య శంకర్ పేర్కొన్నారు. పరిశోధన పై వెళుతున్న ఆచార్య శంకర్ ను వైవియూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, ప్రధానాచార్యులు ఎస్.రఘు నాథరెడ్డి, నానో టెక్నాలజీ సహ ఆచార్యులు డాక్టర్ మమత, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

కూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తి రిమాండ్ తరలింపు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగు నియోజక వర్గంలోని పెద్దమడియం మండలం నెమలిదిన్నె గ్రామంలో మంగళవారం మద్యం మత్తులో కన్న కూతురి పై కన్న తండ్రి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది. గ్రామంలోని ఎస్సీ కులానికి చెందిన పగడాల ఓబులేసు అనే కీచక తండ్రి కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇం ట్లో భార్య లేని సమయంలో మతిస్థిమితం లేని తన కూతురిపై అత్యాచారం చేయడంతో, దీంతో అమ్మాయి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల నివాసం ఉండేవారు ఆ కీచక తండ్రికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పెద్దమోడియం ఎస్సై సుబ్బారావు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. ఈ విషయంపై బుధవారం మధ్యాహ్నం జమ్మల మడుగు ఇన్చార్జి డీఎస్పి రమాకాంత్ ను వివరణ కోరగా బాలిక పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడి పై ఫోక్సో కేసు నమోదు చేసి కేసు కట్టడం జరిగిందని కోర్టుకు హాజరుపరిచి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు.ఇలాంటి అత్యాచారాల కు మరె వరు పాల్పడ కుండా నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పకడ్బందీగా సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర - సుండుపల్లె: ఏడాదిగా జరిగిన అభివృద్ధి పనులు, వినియోగించిన నిధుల పై సామాజిక తనిఖీ, బహిరంగ సమావేశాన్ని నిర్వహించినట్లు పి.డి వెంకటరత్నం తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా 2023-2024 సంవత్సరా నికి సంబంధించిన పనులు మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఏ విధంగా జరిగాయి, ఆ నిధులను ఏ పనులకు వినియోగించారు అనే విషయాలపై ఆరా తీశారు. ప్రతి గ్రామపంచాయతీ లో జరిగిన అన్ని పనులపై టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ల సమక్షంలో ప్రజలందరికీ తెలిసేలా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రాబోవు రోజుల్లో మరింత మెరుగైన పనులు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు వినియోగపడేలా చూడా లని ఆదేశించారు. గతంలోనే గ్రామ పంచాయతీల వారీగా తనిఖీలు నిర్వహించి నివేదికను తీసుకొని సంబంధిత అధికారుల సమక్షంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మడితాడు గ్రామపంచా యతీలో పనులు చేయకపోయినా పేమెంట్లు చేశారని, హౌసింగ్ లో అదనపు నిధులు మంజూరు చేశారని, ఒకే కుటుంబానికి రెండు జాబ్ కార్డులు ఎలా వచ్చాయని ఫీల్డ్ అసిస్టెంట్ ను నిలదీశారు. ఈ విధంగా ఒకే కుటుంబం లో ఇద్దరికీ జాబ్ కార్డులు తయారు చేయించి ఒక్క కుటుం బానికి అదనంగా వంద రోజులు పనులు కల్పిం చడం ప్రభుత్వా నికి గండి కొట్టడం అని ఆయన మండిపడ్డారు. అలాగే కొన్ని గ్రామాల్లో మామిడి చెట్లు నాటినచోట చనిపోయా యని తిరిగి నాటిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. సొంటంవారిపల్లి గ్రామపం చాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడం వలన అభివృద్ధి పనుల్లో వెనుకబడి ఉన్నట్లు తెలిపారు. మరి కొన్ని గ్రామపం చాయతీలలో పనులు బాగా చేయిం చాలని ఫీల్డ్ అసిస్టెంట్ లను టెక్నికల్ అసిస్టెంట్లను ఏపీఓ మాలిక్ భాషాను ప్రసంసించారు. పలు గ్రామ పంచాయతీలో రూ. 22 వేలు రికవరీలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి ప్రతాప్,సుండుపల్లె క్లస్టర్ ఏపీ డి నందకుమార్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఉమామహేశ్వర రావు, నందకుమార్, ఎస్టియం లోకేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఏపీడి మాలిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియమకాల్లో సత్తా చాటిన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదు వుతున్న విద్యార్థిని విద్యా ర్థుల కోసం బుధవారం ప్రముఖ బహుళ జాతి సంస్థ క్యు స్పైడర్, బెంగుళూరు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక వేతనానికి ఎంపికయ్యారు. ఈ ఉద్యోగ నియామకాల కార్యక్రమానికి హాజరైన క్యూ స్పైడర్ హెచ్ ఆర్ విభాగపు ప్రతినిధులు సృజన, శ్రీలేఖ హాజరైన విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఐటీ రంగ నియామకాల విధివిధానాలను, రాత పరీక్ష ,గ్రూప్ డిస్కషన్, వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 12 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి సాఫ్ట్వేర్ డెవలపర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి నాలుగు లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ , కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కే.చంద్రశేఖర్ వివిధ విభాగాల అధిపతులు , అధ్యాపకులు అభినందించారు.

ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుపై తాడోపేడో తేల్చుకుంటా..

డిసెంబరు 27వ తిరుపతిలో పొలికేక: కుంచం

విశాలాంధ్ర-పులివెందుల: దశాబ్దాల కాలం పాటు సాగుతున్న ఉద్యమంలో ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుపై ఇక తాడోపేడో తేల్చుకుంటానని, అందుకు తిరుపతిలో డిసెంబరు 27వ తేదీన రాయలసీమ పొలికేక నిర్వహించనున్నట్లు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం స్పష్టీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు రాజధానిని విజయవాడనే ఖరారు చేస్తుంటే ఏ ఒక్కరూ నోరుమెదపకోవడం సిగ్గుచేటన్నారు. తరతరాలుగా పాలకుల అసమర్థ విధానాల వల్ల రాయలసీమ తీవ్ర అన్యాయానికి గురవుతోందన్నారు. ప్రత్యేక రాయలసీమ కోసం ఉద్యమాన్ని తెరపైకి తీసుకొచ్చినప్పుడు అప్పట్లో యుపిఏ చైర్పన్ సోనియాగాంధీ, కేంద్ర మంత్రులు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అశాస్త్రీయంగా విభజించారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో ప్రత్యర్థి పార్టీలు కూడా సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుముక్కలైంద న్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన అశాస్త్రీయంగా జరిగిందని సాక్ష్యాత్తు ప్రధాని మోదీ ప్రస్తావించిన విషయాన్ని కుంచం గుర్తుచేశారు. కానీ ఇలా ఎన్నాళ్లని ఓపిక పట్టే సమయం కూడా లేదన్నారు. సీమ వాసుల చిరకాల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాయలసీమ లేదా కేంద్ర పాలిత ప్రాంతం ఏదో ఒకటి ఏర్పాటుపై తాను తాడోపేడో తేల్చుకుం టానని పనరురుద్ఘాటించారు. ఇప్పటికైనా సీమ ప్రాంత రాజకీయపార్టీల నాయకులు, అధికార పార్టీ నాయకులు గళం విప్పకపోతే రాయలసీమ అడుగడుగునా అన్యా యానికి గురవుతుందని, అటువంటి వారు సీమ ద్రోహు లుగా చరిత్రలో మిగిలి పోతారని తెలిపారు. తాను డిసెంబరు 27వ తేదీన తిరుపతిలో తలపెట్టిన రాయలసీమ పొలికేకకు సీమ వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

లైసెన్స్ లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు: సీఐ

విశాలాంధ్ర - ఖాజీపేట : దీపావళి సందర్భంగా లైసెన్స్ లేకుండా ఎవరైనా టపాసులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ మోహన్ హెచ్చ రించారు. బుధవారం మండల కేంద్రంలో ని టీచర్స్ కాలనీ బైపాస్ రోడ్డు వద్ద లైసెన్స్ తీసుకొని ఏర్పాటుచేసిన ఆరు టపాసుల అంగళ్లను సిఐ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా టపాసుల అంగళ్ల యజమా నులతో మాట్లాడుతూ ప్రతి షాపు లైసెన్సు కలిగి ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.

ముద్దాయిలపై బైండోవర్ కేసులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : గతంలో అక్రమ మద్యం కేసులలో ముద్దాయి లుగా వున్న 22 మందిని బుధవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించడం జరిగింది. వాళ్ళు మరల తిరిగి నేరాలకు పాల్పడకుండా, శాంతి బద్రతలకు విఘాతం కలిగించకుండా ముందు జాగ్రత్త చర్యగా తహసీల్దార్ ముందు హాజరుపరచి బైండోవర్ చేయడం జరిగిం దని ఎస్ఐ కొండారెడ్డి చెప్పడం జరిగింది. పోరుమామిళ్ల పట్టణం లోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల అంగళ్ళను సిఐ శ్రీనివాసులు పర్యవేక్షించి షాపుల యాజమా న్యంకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

పంచాయితీల అభివృద్ధే ప్రధానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని స్త్రీశక్తి భవన్ లో బుధవారం పోరుమామిళ్ల మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. పారిశుధ్యం గురించి, ప్రజల ఆరోగ్య స్థితిగతుల పైన ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఎంపిడివో రమణారెడ్డి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే షాప్ సీజ్ -తహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని బాణాసంచా దుకాణదారులు ప్రభుత్వ నిబందనలు అతిక్రమిస్తే షాప్ లను సీజ్ చేస్తామని తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్, సిఐ హెమసుందర్ రావు పేర్కొన్నారు. రెడ్డివారిపల్లి గ్రామపంచాయితీ పరిధిలో శ్రీనరసింహస్వామి ఆలయం సమీపంలో త్రిమూర్తినగర్ లో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు షాపు కు షాపుకు మధ్య మూడు మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాల వద్ద ఇసుక,నీరు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. దుకాణాలలో బాణాసంచా విక్రయాలలో చిన్న వయసు గల పిల్లలు ఉండరాదన్నారు.ఫైర్ ఎస్ఐ కె విజయ్ కుమార్, ఆర్ఐ లక్ష్మిదేవి, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జునరెడ్డి తదితరులు 35 బాణాసంచా దుకాణాలను పరిశీలించారు. బాణసంచా దుకాణాల వద్ద అగ్నిప్రమాదాల నివారణ కొరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది మొత్తం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పర్యవేక్షిస్తున్నారు.

కడప బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయ భాస్కర్ రాజుపై మంత్రి మండిపల్లి ఆగ్రహం

రవాణా అధికార్లు యూనిఫామ్ లేకుండా రోడ్డు పై కనబడితే కఠిన చర్యలు

రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని మంత్రి హితవు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అధికారై ఉండి అక్రమ వసూళ్లు పాల్పడటం హేయమని, అధికారిని ప్రశ్నించడం పట్ల డ్రైవర్ల ఆవేదన అర్థమవుతుందని, కడప ఆర్టీవో ఆఫీస్‌లో బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ భాస్కర్ రాజు అక్రమంగా డ్రైవర్లు వద్ద వసూళ్లకు పాల్పడుతూ ఉన్న వీడియో వైరల్ కావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఇటువంటి అధికారుల పట్ల తప్పని సరిగా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్‌లో మరో అధికారి ఇలాంటి చర్యలకు తావు ఇవ్వకుండా చర్యలు ఉంటాయని, రవాణా అధికార్లు యూనిఫామ్ లేకుండా రోడ్డుపై కనబడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి వెల్లడించారు. రవాణా అధికారులు శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి సూచన చేశారు. జరిగిన ఘటనపై మంత్రినారా తీశారు.నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అపార్ విషయంలో ప్రధానోపాధ్యాయులను ఇబ్బంది పెట్టొద్దు

కడప జిల్లా నూతన డీఈఓకి ఎస్టియు వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:కడప జిల్లా నూతన డిఈఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి మీనాక్షి గారిని ఎస్టియు కడప జిల్లా శాఖ పక్షాన గౌరవ సూచికంగా కలిసి సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డి ఈ ఓ దృష్టికి పలు సమస్యలు తీసుకోవడం జరిగింది అపార్ విషయంలో క్షేత్రస్థాయిలో ప్రధానోపాధ్యాయులను తొందరపెట్టి గడువు పెట్టి ఇబ్బంది పెట్టవద్దని తద్వారా తప్పులు దొర్లే అవకాశం ఉందని ప్రస్తుతం సర్వర్ కూడా చాలా నిదానంగా స్పందిస్తుందని తెలిపారు. నవంబర్ లో నిర్వహించనున్న మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులను పారదర్శకంగా జరపాలని ఎస్ టి యు కడప జిల్లా శాఖ డిఈఓ ని కోరింది.జిల్లాలో నవంబర్ నెలలో జరగబోయే మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల కొరకు సీనియార్టీ జాబితాను పారదర్శకంగా తయారుచేసి పదోన్నతులను పారదర్శకంగా చేపట్టాలని ఎస్ టి యు నాయకులు కోరారు.అందుకు జిల్లా విద్యాశాఖ అధికారిని సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. సురేష్ బాబు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. రమణారెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. బాలగంగిరెడ్డి , జిల్లా అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు ఇలియాస్ భాష, యన్. సంగమేశ్వర రెడ్డి జిల్లా నాయకులు జి. రామ్మోహన్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ రవిశంకర్ రెడ్డి,వై. వెంకటసుబ్బయ్య కడప నగర శాఖ అధ్యక్షుడు సాదిక్,రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వాడివేడిగా జరిగిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర- పీలేరు : కలకడ మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు తహసీల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలను ఏ మేరకు పరిష్కరించారో తెలియజేయాలంటూ బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేయడంతో సమావేశం వాడి వేడిగా జరిగింది. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చాను ఇకనుండి నా దృష్టికి వచ్చే ప్రతి సమస్యకు తన పరిధిలో అయ్యే వాటిని పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం ఈ సమావేశంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలానికి 15వ ఆర్థిక సంఘం క్రింద ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి మరియు మండల పరిధిలోని ఏ ,ఏ పంచాయతీకి ఎన్ని నిధులు మంజూరు చేశారు ఎంత ఖర్చు చేశారు వాటి వివరాలు సంబంధిత అధికారులు తెలియజేయాలని కోరారు. మండల కేంద్రంలో వెటర్నరీ హాస్పిటల్ వెళ్ళుదారి కబ్జాగురైందని కావున సర్వే చేసి హాస్పటల్ కు దారి సౌకర్యం కల్పించాలని కోరారు .మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ప్రత్యేకంగా స్మశాన వాటికకు స్థలాలు కేటాయించి రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని సంబంధిత అధికారులను కోరారు. కలకడ మండల కేంద్రంలో ఉండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వచ్చే పేషెంట్లను అవసరం ఉన్నా, లేకున్నా పెద్ద హాస్పటల్ కు రెఫర్ చేయడం చాలా బాధాకర విషయం అని అధికారులు తీరుపై వీరు మండిపడ్డారు. ఎస్సీ,ఎస్టీ కాలనీలకు హరిజనవాడ, ఎరుకల కాలనీ మరియు తాండాల పేర్లను తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ అధికారులు అవే పేర్లును కొనసాగిం చడం చాలా బాధాకర విషయమని, ఇకమీదటైనా హరిజన ,గిరిజన కాలనీలు అనే పదాలు వాడకుండా ఎస్సీ ,ఎస్టీ కాలనీ వాసులు కోరుకున్న పేర్లు ఆమోదించి గెజిట్ లో పొందుపరచాలని వీరు అధికారులను కోరారు. మండల పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని మరియు అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వీరు కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో అబ్దుల్ రహీమ్ ,ఎంఈఓ మునీంద్రనాయక్, ఏపీవో చెన్నకేశవులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎస్సీ సంఘాల నాయకులు పాలకుంట నరసింహులు, వంగిమల్ల హరినాథ, దామోదర్, జీవి రమణ, పాలకుంట చౌడప్ప, రజిని, ఓబులేసు ,రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం-ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ లోపల ఫ్లోరింగ్ లేక హాస్పిటల్‌కు వచ్చే రోగులు, గర్భవతులు, టీకాలకు వచ్చే తల్లులు ఇబ్బంది పడుతున్నారని వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు, మాజీ కౌన్సిలర్ కాకుమాని ఆనంద్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఆసుపత్రిలోని సమస్యలను ఎమ్మెల్యే వరదకు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కమీషనర్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని రకాలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఓఎం వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచనల మేరకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సారథ్యంలో పట్టణం లోని 13వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యకర్తలకు భరోసా లాంటిదని, రూ.100తో సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల ప్రమాధ భీమా అందుతుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వ నమోదును చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ ప్రసాద్, యేసు, పూల బాష, మైకేల్ రవి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికాస్ విహార్ దివ్యాంగుల పాఠశాల నందు ఏబీ భువిక పుట్టినరోజు సంధర్భంగా అన్నదానం నిర్వహించారు. దీపావళి సెలబ్రేషన్స్ భవిక తల్లిదండ్రులు అద్దేపల్లి బాలరాజు గారి భాస్కర్ రాజు మరియు దివ్యలు నిర్వహించారు. ఇలా పుట్టినరోజులు, పెళ్లి రోజులు వృధా చేయకుండా ఇలా దివ్యాంగులకు నిర్వహించడం చాలా గొప్ప విశయం అని శూలం లక్ష్మిదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ మరియు వికశిత ఫౌండేషన్ కార్యదర్శి శూలం శివప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పక్కా గృహాలను త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా గృహాలు పెండింగ్ లేకుండా ప్రస్తుత ప్రభుత్వంలో నిధులు ఇస్తామని వెంటనే పూర్తి చేయాలని హౌసింగ్ డి.ఈ. శివయ్య పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని చింతకుంటపల్లి లేఔట్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాగ్రహాలు మొదలుపెట్టి మధ్యలో ఆగిపోయిన వాటిని గుర్తించి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే బిల్లులు అందిస్తామని త్వరి తగిన ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. లబ్ధిదారులకు కాలనీలో రోడ్డు విద్యుత్తు సదుపాయాలు లేని చోట వెంటనే ఏర్పాటు చేస్తామని లబ్ధిదారులు ముందుకు వచ్చి తొందరలో పక్క గృహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే అందిస్తామని ఆయన లబ్బిదారులకు సూచించారు. డిసెంబర్‌లో నూతన పక్క భవనాలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. అర్హులైన వారు నూతన పక్కా గృహాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, హౌసింగ్ ఏఈ జనార్ధన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వార్డు సభ్యులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచాయతీలోని యర్రబల్లె కాలనీ నందు సమస్యలు పరిష్కరించాలని వార్డు సభ్యులు షబ్బీర్, ముక్తియార్, అమీర్‌లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కామనూరులోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సంధర్భంలో కాలనీలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి వారికి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

శాశ్వత సభ్యత్వం సేకరణలో అగ్రస్థానంలో ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : తెలుగు దేశం పార్టీ శాశ్వత సభ్యత్వం సేకరణలో స్టేట్ లో నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి అగ్ర స్థానంలో నిలిచారు. కట్టా గుండయ్య నాయుడు కుటుంబ సభ్యులు కట్టా గుండయ్యానాయుడు, కట్టా నాగే శ్వరమ్మ,కట్టా మనోజ్ కుమార్, కట్టా వెంకటశిరీష మొత్తం నలుగురు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు,తిమ్మిశెట్టిపల్లి మణి (కొడిమణి), ఓబులవారిపల్లి మండలంలోని కోసూరు శ్రీనివాసులునాయుడు, చిట్వేల్ మండలం లోని తిమ్మాయిగారిపల్లికి చెందిన కావటూరు రవీంద్రనాయుడు, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, పెనగలూరు మండలానికి చెందిన నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి తదితరులు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారని ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఆత్మగౌరవానికి నిదర్శనం అన్నారు. సభ్యత్వం తీసుకోవ డానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ఒక గౌరవం క్రమశిక్షణ నిబద్ధత కలిగిన కార్యకర్తలుగా ప్రజలు భావిస్తున్నారన్నారు.లక్ష రూపాయలు సభ్యత్వం తీసుకున్న వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్,ముక్కా రూపానందరెడ్డి హృదయ పూర్వకంగా అబినందించారు.

అన్నమయ్య జిల్లా డీ.ఈ.ఓ ను మర్యాదపూర్వక కలిసిన పిఆర్టియు నాయకులు

విశాలాంధ్ర -లక్కిరెడ్డిపల్లి : అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కే సుబ్రహ్మణ్యం ను పి ఆర్ టి యు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎం సూర్యుడు నాయక్ , ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారు ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్దు నాయక్ , రమణయ్య , హుస్సేన్ భాష , జయరామ్ రాజు , బలరాం నాయక్ , మద్దయ్య , వెంకటరమణయ్య , వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీపావళికి పాఠశాలకు సెలవు ప్రకటించాలి-యుటిఎఫ్

విశాలాంధ్ర- పీలేరు : హిందువుల పండుగలో ప్రాముఖ్యత గల దీపావళి పండుగకు ఒక రోజు మాత్రమే సెలవు ప్రకటించడం పట్ల యుటిఎఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేసిందని ఆ సంఘ నాయకులు సదాశివారెడ్డి, శివారెడ్డి,అక్రమ భాషలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిల్లిపాది ప్రతి ఒక్కరు ఐకమత్యంగా కలసి మెలసి దీపావళి పండుగను అత్యంత వైభవంగా బాణసంచాలతో తో ఆనందోత్సవాలతో జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఏడాది దీపావళి పండుగ సందర్భంగా నరక చతుర్దశి, దీపావళికి రెండు రోజులు సెలవులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. అయితే ఈసారి ఒకరోజు మాత్రమే సెలవు ఇవ్వడం జరిగిందని తెలిపారు.,అధికారులు స్పందించి దీపావళి పండుగకు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సుధాకర్, వేణుగోపాల్,డివిజన్ నాయకులు మోహన్ రెడ్డి,విశ్వనాథరెడ్డి, జంగారెడ్డి,ఈశ్వర మహేంద్ర,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దళిత భూములను పరిశీలించిన ఎస్సీ కార్పొరేషన్ అధికారులు

దళిత కుటుంబాలకు అండగా సీపీఐ ఎర్రజెండా

సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : కెవిపల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో రవీంద్రనాథ్ రెడ్డి వద్ద ఉన్న భూమిని గతంలో ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసి భూమి లేని నిరుపేద దళిత కుటుంబాలకు వ్యవసాయం కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములు పంపిణీ చేయడం జరిగిందని, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్ వెంకటేష్ ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు వివరించడం జరిగింది దళితులను మోసగించి ఎస్సీ కార్పొరేషన్ భూములను ఆక్రమించుకున్న రవీంద్రనాథ్ రెడ్డిపై సోమవారం జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ గారికి విన్నవిచ్చుకున్న తర్వాత బుధవారం ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఈవో కుమదా వారి సిబ్బంది తిమ్మాపురం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ఇచ్చిన భూములను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గానికి కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ కమీషన్ కు అమ్మిన భూ యజమాని రవీంద్రనాథ్ రెడ్డి కొంత మంది బినామీల పేరుతో ఇచ్చిన భూములను నిరక్షరాస్యత ఉన్న దళితులచేత సంతకాలు చేయిం చుకోని దళితులకు అన్యాయం చేయడం జరిగిందని దళితులను మోసం చేసిన చేసిన భూ యజమాని రవీంద్రనాథ్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసి అతనిపై చట్టరిత్యా చర్యలు తీసుకోని, నిరుపేద దళిత కుటుంబాలకు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు న్యాయం చేయాలని లేనిపక్షంలో దళిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు సీపీఐ ఎర్రజెండా దళిత కుటుంబాలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఈవో కుమదా మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేసే విధంగా పై అధికారులకు వివరిస్తాము తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిన్న, వెంకటరమణ, వెంకటరమణ,రెడ్డి,శేఖర్,రామ సుబ్బమ్మ, రెడ్డెమ్మ,ఈశ్వరమ్మ, అశోక్ ,వెంకట్ సుబ్బమ్మ ,నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణే.. పోలీసుల కర్తవ్యం

విశాలాంధ్ర-మదనపల్లె : ప్రజల రక్షణే.. పోలీసుల ప్రథమ కర్తవ్యమని మదనపల్లె డిఎస్పీ కొండయ్యనాయుడు నాయుడు పేర్కొన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ ముగింపు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మదనపల్లె పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుండి పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ దేశం లోపల ప్రజల మాన, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఏకైక శాఖ పోలీసు శాఖ అని అన్నారు. ప్రజల సేవలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరించు కోవడానికి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. వారి సేవలను స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ బహిరంగ వేలంకు దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర- పీలేరు : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో రేపు నెలలో జరిగే బహిరంగ వేలంకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పీలేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వి.సుబ్బారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు మదనపల్లి ఏపీఎస్ బీసీఎల్ డిపోలో ప్రభుత్వ వైన్ షాపుల్లోని మునుపటి 65ఫ్రీజర్లు, బ్యాటరీల తో పాటు 67ఇన్వర్టర్లు,75క్యాష్ చెస్ట్ లు,152క్యాష్ కౌంటింగ్ మిషన్లు, 240స్కానర్లును ఏపీఎస్ బీసీఎల్ మదనపల్లి డిపోలో నవంబరు 7వ తేదీన బహిరంగ వేలం వేయబడునన్నారు. పాల్గొనదలచిన వారు 5000 డిపాజిట్ కట్టి వేలంలో పాల్గొనాలని పీలేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వి.సుబ్బారెడ్డి తెలిపారు.

రెండు రోజులే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర -రామసముద్రం : రామసముద్రము మండలము కు నవంబర్ నెలకు సంబంధించి 2 కోట్ల 65 లక్షల 94 వేలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు పంపిణీ చేసేందుకు నగదు మంజూరైనట్లు ఎంపీడీవో భాను ప్రసాద్ బుధవారం తెలిపారు నవంబర్ 1 వ తేదీన ఉదయము 6:00 నుండి పెన్షన్ పంపిణీ ప్రారంభము అవుతుందని. కేవలము 1, 2 వ తేదీన మాత్రమే పెన్షన్ పంపిణీ వుంటుందని పేర్కొన్నారు. 2 వ తేదీ అర్థరాత్రి 12:00 గంటలకు పెన్షన్ పంపిణీ వెబ్సైట్ పనిచేయదని తెలిపారు పెన్షన్ల లబ్ధిదారులు సాధ్యమైనంత మేరకు 1 వ తేదీన అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు.

ఆధార్ కార్డుల గోలమాల్‌కు పాల్పడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోండి- మాలమహానాడు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆధార్ కార్డుల గోలమాల్ కు పాల్పడిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పీలేరు మండల తహసీల్దార్ భీమేశ్వర్ రావుకు మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి గుఱ్ఱం లోకనాథంవినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం లోకనాథం మాట్లాడుతూ దొడ్డిపల్లి పంచా యతీ బండమీద పల్లి ఎస్సీ కాలనికి చెందిన గుండూరు రెడ్డప్ప బాలంవారిపల్లి పంచాయతీ నూనెవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ తనకు తెలియకుండా ఆధార్ కార్డులను గోల్ మాల్ చేసి తనదైన శైలిలో ఆధార్ సెంటర్ నిర్వాహకులకు తన చేతివాటం ప్రదర్శించి ఆధార్ కార్డులలో తన తల్లిదండ్రుల పేర్లను మార్చితన తల్లి గుర్రం లక్ష్మీదేవి పేరును మార్చి గంగాపురం లక్ష్మీ గాను, తన తండ్రి పేరును గంగాపురం గంగయ్యగా మార్చి ఆధార్ కార్డులను గోల్ మాల్ చేశాడని ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ తన తల్లిదండ్రుల పేర్లను చట్టపరమైన విధివిధానాలను పాటించకుండా చట్ట వ్యతిరేకంగా మార్చిన ఆధార్ కార్డులపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు స్పందించిన తహసీల్దార్ ఆధార్ కార్డుల గోల్ మాల్ పై విచారణ జరిపి సదరు ఉపాధ్యాయుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమం మాలమహానాడు సీనియర్ నాయకులు కె. గట్టప్ప, మాలమహా నాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ పాల్గొన్నారు.

తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెసి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తాహసి ల్దార్ కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పీలేరు పట్ట ణంలో జరుగుతున్న నేషనల్ హైవే పనులు ఎంతవరకు జరుగుతున్నాయి, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు.అదేవిధంగా పీలేరులో ఉన్న గ్యాస్ కార్యాలయాలను కూడా తనిఖీ చేసి దీపం కనెక్షన్ పథకం కింద లబ్ధిదారులకు అందరికీ ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందే విధంగా చూడాలని తెలిపారు.

చిరుత దాడిలో చనిపోయిన ఆవులకు పరిహారం

విశాలాంధ్ర-మదనపల్లె: చౌడేపల్లె మండలం, కొండా మర్రి పల్లికి చెందిన ఎస్. హుస్సేన్ భాష నిమ్మనపల్లె మండలం, తవలం అడవికి మేతకు వెళ్ళిన పాడి ఆవును చిరుత పులి నెల క్రితం చంపేసిన సంగతి తెలిసిందే. బాధితులు తవళం బీటు పరిధిలోకి రావడంతో ఎఫ్ ఆర్ఓ. వేణుగోపాల్ బాబు, డిఆర్ఓ మదన్ మోహన్, ఎఫ్ బీ ఓ త్యాగరాజు నాయుడు ఎఫ్ బీ ఓ దీప లు కలసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించి ఎమ్మెల్యే బాధితుడు హుస్సేన్ బాషా కు ప్రభుత్వం తరపున రూ.60,000 చెక్ ను పరిహారంగా ఇప్పించారు. ఇకమీదట అడవిలోకి ఆవులు, గొర్రెలు కాని తీసుకెళ్ల వద్దని తెలిపారు.

శ్రీవారికి వెండి కిరీటం వితరణ

విశాలాంధ్ర - బద్వేలు: బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లక్ష్మీ పాలెంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి బుధవారం కామ సముద్రం మురళి కుటుంబ సభ్యులు సుమారు 1,50,000/- వ్యయంతో తయారు చేపించిన ఒకటిన్నర కిలో వెండి కిరీటంను శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సమర్పించేందుకు ఈరోజు వేదపండితులు మరియు ఆలయ ఈవో, కమిటీ సభ్యుల చేతికి వారు అందజేశారు, వారికి ఆలయ ఈవో మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేస్తూ... శ్రీవారి కరుణ కటాక్షాలు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ లా ఉండాలని పలువురు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మెంటా అశోక్, కామసముద్రం హర్ష బాబు, ఆలయ సిబ్బంది రాజు, కొండయ్య సాంబయ్య తో పాటు కామసముద్రం మురళి పాల్గొన్నారు.

మానసిక బలంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - ఖాజీపేట : మానసికంగా ఒత్తిడికి గురికాకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తరణాధికారి నాగభూషణం పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సు గలవారిలో ఏడుగురిలో ఒకరు 14% మానసిక ఆరోగ్య పరిస్థితులను అనుభవిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసిందని, అయినప్పటికీ ఎక్కువగా గుర్తించబడక పోవడంతో చికిత్స కూడా చేయబడలేదని నాగభూషణం తెలిపారు.రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్ కార్యక్రమం వారు నెల నెల నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా అక్టోబర్ నెల లో మెంటల్ హెల్త్ అనే ఇతివృత్తాన్ని ఇవ్వటం జరిగిందని అందులో భాగంగా ఖాజీపేట సర్వంఖాన్ పేట జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మానసిక ఆరోగ్యము పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాగభూషణం, మైదుకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఆర్.కే.ఎస్.కే అడో లెసెంట్ హెల్త్ కౌన్సిలర్ సుబ్రమణ్యం పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ శోభన్ బాబు, సి.హెచ్.ఓ మౌలిక, ఏ ఎన్ ఎం లు శాంతమ్మ, మహేశ్వరి, హేమలత, ఆశావర్కర్ సునీత పాల్గొన్నారు.

చైతన్యలో ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ నృత్యాలు, ప్రసం గాలతో తమ ప్రతిభను చూపించారు. విద్యార్థులు తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. సాంప్రదాయ నృత్యాలు, సమకాలీన గీతాలు, దీపావళి సందేశంతో కూడిన ప్రసంగాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ పై దృష్టి పెట్టాలన్న ఉద్దేశంతో, పటాకులు ఉపయోగించడం వల్ల కలిగే ఆరోగ్య, పర్యావరణ హానులను వివరించారు. .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బి. చైతన్య రెడ్డి గారు, బి. చేతన్ రెడ్డి , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని... పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. సురక్షితంగా పండుగ జరుపుకునేందుకు చేయాల్సిన, చేయకూడని అంశాలను ఎస్.పి గారు వివరించారు. చిన్నారులు తల్లితండ్రుల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలి. బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలి. రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవాలి. ముందుజాగ్రత్తగా బకెట్ లలో నీరు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్త వహించాలి. లైసెన్స్ ఉన్న దుకాణంలోనే బాణాసంచా కొనుగోలు చేయాలి. బాణసంచా ప్యాకెట్ పై ముద్రించిన తయారీ తేదీ, ప్యాకెట్ పై తయారీదారు ముద్రించిన జాగ్రత్తలను పాటించాలి. పెద్దలు టపాసులు కాల్చేటపుడు పిల్లలను దూరంగా ఉంచాలి. ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అనుకోని ప్రమాదం జరిగి గాయాలు అయితే తక్షణం సమీపంలోని ఆస్పత్రికి తరలించాలి. ఇంటిలోపల బాణాసంచా కాల్చకూడదు. సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం. దయచేసి అలా చేయకండి. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరం. దయచేసి అలా కాల్చకండి. ఆస్పత్రుల వద్ద బాణాసంచా కాల్చరాదని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రజలకు సూచించారు.

మున్సిపల్ స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఆర్మీ రిక్రూట్మెంట్ కొరకు కొరకు మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న పను లు సకాలంలో పూర్తి చేయాలని. కమిషనర్ మనోజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు ప్రసాద్ రెడ్డి బుధవారం నగర పర్యటనలో భాగంగా మున్సిపల్ స్టేడియం పరిసర ప్రాంతాలను ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు.మున్సిపల్ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేయబడిన దీపావళి పటాకుల స్టాల్స్ లో అన్ని జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని, ఆ స్టాల్స్ యాజమాన్యానికి కమిషనర్ గారు ఆదేశాలు జారీ చేశారు. పటాకుల అమ్మకాల ప్రాంతంలో అనుమతిని మించి ఉన్న దుకాణాలను తక్షణమే తొలగించా లని, మరియు వీటిని పర్యవేక్షించే బాధ్యతను టౌన్ ప్లానింగ్ అధికారులకు, ట్రాన్స్పోర్ట్ విభాగ సిబ్బందికి అప్పగించారు. అదనంగా ఉన్న దుకాణాలను వెంటనే తొలగించడం జరిగినది. దీపావళి పండుగ సందర్భంగా పటాకుల విక్రయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రజలకు అవగాహన కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. అలాగే, స్టేడియంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎటువంటి అజాగ్రత్తకు తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. దీపావళి పండుగను సురక్షితం గా జరుపుకోవాలని, ప్రజలందరూ పటాకులను కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, నీరు మరియు ఇసుక బకెట్ సమీపంలో ఉంచుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం, మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఆర్మీ ర్యాలీ రిక్రూట్మెంట్ పనులను కూడా కమిషనర్ పరిశీ లించారు. ఈ పనులు 5వ తేదీలోగా పూర్తి చేయవలసిం దిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ . డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ . అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాప్ రెడ్డి నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు

అప్రమత్తంగా ఉంటేనే ఆనంద దీపావళి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దీపావళి వస్తుందంటే చాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఆనందమే. టపాసులు కాల్చి బాణాసంచా వెలుగులతో ఆనందించేవారే చాలా మంది. అయితే ఇదే తరుణంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరమూ ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భారీ మూల్యం చెల్లించకోక తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా తారాజువ్వలు, టపాసులు కాల్చే సమయంలో పశువుల పాకలు, పూరిళ్లు, పెట్రోల్ బంకులు, జనసంచార ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనుమతులు పొంది బాణాసంచా విక్రయించే దుకాణదారులు కూడా పక్కా నిబంధనలు పాటించాలి.

దుకాణదారులు పాటించాల్సినవి ఇవి: వ్యాపార కూడళ్లు, నివాసాల మధ్య బాణాసంచా విక్రయ కేంద్రాలు ఉండకూడదు. నైపుణ్యమైన ఎలక్ట్రీషియన్తో వైరింగ్ చేయించాలి. డ్రమ్ముల్లో తగినంత నీటిని, అగ్ని నిరోధక సిలిండర్లు, బకెట్లలో పొడి ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి. పొగ తాగరాదని సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శకటాలు వెళ్లేందుకు అనువైన దారి ఉండాలి. దుకాణానికి దుకాణానికి మధ్య మూడు మీటర్లకు పైగా కనీస దూరం ఉండాలి. దుకాణాల సమీపంలో బాణాసంచాను కాల్చి పరీక్షించరాదు.

కొనుగోలుదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: బాణాసంచా పేల్చే సమయంలో నూలు బట్టలు, కళ్లద్దాలు ధరించాలి. ఐఎస్ఐ మార్కు ఉన్న సామాగ్రినే కొనాలి. ముఖానికి, చెవులకు దగ్గరగా పెట్టి బాణాసంచా కాల్చరాదు. పెద్దల సమక్షంలోనే పిల్లలు బాణా సంచా కాల్చేలా చూడాలి. సగం సగం కాలిన వాటి జోలికి వెళ్లరాదు. చేతిలో పట్టుకొని బాంబులను, చిచ్చుబుడ్లను కాల్చడం ప్రమాదకరం. బాణాసంచా కాల్చి రహదారులపై నడిచే ప్రజలు, బస్సులు, ద్విచక్రవాహనాలపై వేయరాదు.

నిబంధనలు పాటించాల్సిందే: బాణాసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని మండల తాహసీల్దార్ శోభన్‌బాబు, అర్బన్ సీఐ నరేష్‌బాబు సూచించారు. బుధవారం సీఐ బాణాసంచా విక్రయదుకాణాలను పరిశీలించారు. నిబంధనల మేరకు బాణాసంచా విక్రయాలు జరుపుకోవాలని నిబంధనలను బేఖాతరు చేస్తే చట్టపర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

నిబంధనల మేరకే టపాసులను విక్రయించాలి ఆర్డీవో భానుశ్రీ

విశాలాంధ్ర-పులివెందుల: నిబంధనల మేరకు టపాసులను విక్రయించాలని ఆర్డీవో భానుశ్రీ తెలిపారు. పులివెందుల పట్టణంలో టపాసుల దుకాణాలను బుధవారం ఆమె పరిశీలించారు. అక్కడి విక్రయాలు, విధి విధానాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టపాసులను నిర్ణీత ధరలకే విక్రయించాలన్నారు. ఒకవేళ అధిక ధరలకు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గత ఎలా ఉన్నా ప్రస్తుతం ఏ డిపార్టుమెంటు వారికి కూడా గిఫ్ట్ బాక్సుల పేరిట ఉచితంగా ఇవ్వకూడదన్నారు. సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేలా తాము చర్యలు తీసుకున్నామన్నారు. అధిక రేట్లకు విక్రయించినా లేదా నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవని భానుశ్రీ మరోమారు దుకాణాదారులను హెచ్చరించారు.

అనాథలకు అన్నదానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలోని గండిరోడ్డులో ఉన్న మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథవృద్ధులకు అన్నదానం చేశారు. బుధవారం సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. అన్నదానంతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడు, వేంపల్లె అభివృద్ధికి విశేష సేవలు అందిస్తూ, కార్యకర్తలకు తోడ్పాటుగా, అండగా నిలుస్తున్న వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు జన్మదిన వేడుకలను అనాథల మధ్య నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎల్లవేళలా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా నేతలు ఆర్.వేణుగోపాల్, ఆదికేసిరెడ్డి, అభిమానులు పుల్లయ్య తోట నాగేష్, ప్రసాద్ రెడ్డి, శంకర్ రెడ్డి,బ్రహ్మ, నాగేంద్ర, షాకీర్, సునీల్, దివాకర్, భూషణ్, ఆది, రామకృష్ణ, హరి, శివ, లోకేష్, నరేష్ పాల్గొన్నారు.